# రైలు పట్టాలు



శ్రీభాగవతుల సుబ్రహ్మణ్యం

‘రైలు పట్టాల వలన ఉపయోగములేవి ?’ అనే ప్రశ్న వుందనుకోండి. దాన్ని మీరే రకరకాల వ్యక్తుల్ని అడిగారనుకోండి.

వాళ్ళదగ్గర్నుంచి చిత్రాతి చిత్రమైన సమాధానాలొస్తాయి.

ఓ రైల్వే ఉద్యోగిని అడిగితే ‘భలేవారండీ! అదేం ప్రశ్న ?’’ అని నవ్వేసి ఊరుకుంటాడు. కాదూ – కావాలి – చెప్పండని పట్టుపడితే “మరేం ప్రశ్న దొరకలేదా సార్ ! రైల్వేలు దేశప్రగతికి చిహ్నాలు. పట్టాలవెంట పరిగెడుతున్న రైలు చక్రాల్ని చూడండి. దేశం పురోభివృద్ధిలో ఎంత స్పీడుగా దూసుకుపోతోందో మీరు గుర్తించి తీరుతారు’’ అని మనల్ని ఒప్పించడానికి ప్రయత్నిస్తాడు.

అదే ఓ మామూలు వ్యక్తిని అడిగితే “ఏమిటిది మాస్టారూ ! ఇలాంటి పిచ్చిప్రశ్న లేస్తారు. రైలుకట్ట వల్ల ఉపయోగాలు చిన్నప్పుడు ఏవో క్లాసు పుస్తకాల్లో చదూకున్నట్లు గుర్తు. అన్నట్టు నాకు అర్జెంటు పనుంది. ఈసారి తీరిగ్గా వున్నప్పుడు మాట్లాడుకుందాం! వస్తా!’’ అని మీకు పిచ్చెక్కినట్టూ, ఆ పిచ్చివల్ల ఇటువంటి ప్రశ్న వేసినట్టూ డిక్లేర్ చేసి తప్పించుకోజూస్తాడు.

ఓ ఆఫీసర్ని అడిగారనుకోండి. “రైలు పట్టాలు ఎందుకూ... దండగ... వాట్ని మర్చిపోయి చాలా కాలమైపోయింది. విమానాల గురించి అడగండి. ఏరోప్లేన్ల టెర్మినాలజీ గురించి చెప్పమనండి. రన్‌వే అంటే ఏమిటో, కాక్‌పిట్ అంటే ఎలా వుంటుందో, ల్యాండింగ్ ఎలా అవుతుందో వివరించమనండి – చెప్తాను’’ అని డబ్బుడాబు, బలిసిన దర్పం ఒలకబోస్తాడు.

ఓ మధ్యతరగతివాణ్ణి పిల్చి “బాబూ! రైలు పట్టాలెందుకున్నాయ్? వాటివల్ల ఉపయోగం వుందా? వుంటే ఏమిటి’’ని అడిగితే “ఏం చెప్పమంటార్లెండి రైలు పట్టాలున్నా, లేకున్నా ట్రెయిన్లు లేటవడం మానేశాయా? అసలు రైల్వేల తీరుతెన్నుల గురించి చెప్పాలంటే చాలా గ్రంథం అవుతుందిలెండి. ఏ ట్రాక్‌మీద ఏం ప్రమాదం పొంచివుందో చెప్పలేం. అంచేత రైలుపట్టాలు ప్రమాదాలు జరగడానికే వున్నాయ్’’ అని మీరింతవరకూ ఆలోచించని పాత విషయానికే కొత్త లింకు జతచేసి జోక్ చేస్తాడు అతడు.

ఓ ముష్టివాణ్ణి అడిగితే, “రైలుకట్టలు రైళ్ళు నడవడానికే వున్నాయి. రైళ్ళు మాలాంటివాళ్ళు ఫ్రీగా ఎక్కి అడుక్కోడానికే వున్నాయి’’ అని తిరుగులేని సత్యాన్ని తన కన్వయించుకుని రెండు ముక్కల్లో చెప్పేసి, పైసలు వెయ్యమని చెయ్యి జాపుతాడు.

ఓ సిన్మాడైరెక్టరు దగ్గరకెళ్ళి ఇదే ప్రశ్న మీరడిగితే “వండ్రఫుల్ ఐడియా సార్! క్లోజప్‌లో రైలుపట్టాలు చూపిస్తాం. దూరంగా రైలు పెనుభూతంలా దూసుకొచ్చేస్తుంటుంది. లాంగ్ షాట్‌లో దాన్ని

లాగేస్తాం. హీరోయిన్ని దుండగులు కట్టిపడేస్తారు ట్రాక్‌మీద. రైలు వచ్చేస్తుంటుంది. వెంటవెంటనే కెమెరా యాంగిల్స్ మార్చి ఐదారు ఫ్రేముల్లో విడి విడిగా రైలుపట్టాల్నీ, వస్తున్న రైలునీ, ట్రాక్‌మీద పెనుగులాడుతున్న హీరోయిన్నీ తీస్తాం. ఈలోగా హీరో మోటారు సైకిల్ ఛేజింగ్ చేస్తూ మెరుపులా హీరోయిన్ని అలాగే మోటర్‌సైకిల్ మీదకి లాగేస్తాడన్నమాట! హీరోయిన్ రక్షించబడుతుంది. రైలు వెళ్లిపోతుంది. ట్రిక్‌షాట్ ఎఫెక్టులో ఇవన్నీ తీసి మిక్స్ చేస్తాం'' అంటూ టెక్నికల్ పరిభాషలో బోర్ కొట్టడమే కాకుండా, ఏ యే లొకేషన్స్‌లో షూట్ చెయ్యాలనుకుంటున్నాడో ప్రత్యక్షంగా మీకు చూపించడానికి తయారైతే, మీరు అక్కడ్నుంచి తప్పించుకొని పరుగుచ్చుకోవాల్సిందే!

చివరగా సిమ్మయ్యని అడిగితే "ఎందుకేటి బావ్! రైలు కట్ట లుండాల. అవి నేపోతే, మాకు బొగ్గు ఏరుకోనానికి ఎలగ ఈలవుతుంది. రైలు కట్టలుండాల. రెయిళ్లు నడుత్తుండాల. వింజను డయివోర్లు పెతీ రెండేసి పర్లాంగులకీ బొగ్గు నుసి రాల్సాల. అందులో సగం కాలీ - కాలని బొగ్గుల్ని మాం ఏరుకొచ్చి, అమ్ముకొని బతుకులు ఎళ్లదియ్యాల'' అని అమాయకంగా చెప్పేస్తాడు.

మిగిల్న వాళ్లందరిలోనూ ఒకరికి పిచ్చి ప్రశ్నలా, మరొకరికి ప్రగతి చిహ్నంలా, ఇంకొకరికి ప్రమాద సూచికగా, ఓ వ్యక్తికి కళా ఖండం లాగ, ఇంకొ కాయనకి సిన్మాసీనులా కన్పించే రైలు పట్టాలు సిమ్మయ్యకు మాత్రం భుక్తి చూపించే, పొట్ట పోషించే బ్రతుకు రహ దారిగా కన్పిస్తుంది.

ఇంతకీ సిమ్మయ్య ఏ కాటగిరీకి చెందుతాడు?

పైవాట్లో అయితే దేనికీ చెందడు.

వాడొట్టి బీదముండాకొడుకు.

చుట్టుప్రక్కల వాళ్ల భాషలో చెప్పాలంటే 'దరిద్రమ్ముండా కొడుకు' వాడు. వాళ్లలా అన్డంలో ఆశ్చర్యమూ - అతిశయోక్తి రెండూ లేవు.

సిమ్మయ్య దరిద్రుడే. ఆ దరిద్రం అతడ్ని పాతికేళ్లనుంచీ వెంటాడుతూ వస్తూనే వుంది.

దాన్ని అతడు తండ్రి దగ్గర్నుంచి వారసత్వంగా పుచ్చుకున్నాడు.

ఇంకేం ఇవ్వాలో తెలీక తండ్రి దాన్ని ఇస్తే పుచ్చుకోడానికి మరేం మిగలక దాన్నేతండ్రి దగ్గర్నుంచి వారసత్వంగా తీసుకున్నాడు సిమ్మయ్య.

అప్పట్నుంచీ దాన్ని పెంచి, పోషించుకుంటూ వస్తున్నాడు.

దరిద్రంతో పాటే, రెండు మూడు రకాల రోగాలతో స మున్నూరు కాలమూమూలిగే పెళ్లాం ముండ పోచమ్మనీ పోషిస్తున్నా

రాలుగాయి కొడుకు, రౌడీ వెధవ రాంవులుగాడ్నీ రక్షిం కొస్తున్నాడు.

సిమ్మయ్యకి పాతికేళ్లుంటాయ్. కాని చూడ్డానికతడు పం ముసలాళ్లాగ, జీవచ్ఛవంలాగ, రేపో - నేడో కాట్లోకి కాళ్లు పెట్టబోం వాళ్లాగ కన్పిస్తాడు.

వీపుమీద సంసారభారంతో పాటు, బొగ్గులభారం కూడా పం నడుం వంగిపోయి, గూడలదగ్గర గూని వచ్చేసింది.

ప్రపంచ భారాన్నంతా తానొక్కడే మోసేవాళ్లాగ వంగిపోం నడిచే సిమ్మయ్య ఆ పోష్ కాలనీలో చాలా ఇళ్లకు రైలుబొగ్గు సరఫం చేస్తుంటాడు.

సిమ్మయ్య తాతా - తండ్రీ అదే పన్చేసేరు.

అలాగే బ్రతుకులు ఈడ్చారు.

చివరికి అందులోనే చచ్చిపోయేరు.

సిమ్మయ్య తాత ముత్తాతల్ది యిజినారం. పక్కనేవున్న గరివిడిలో మైకా గన్లు పడ్డాక, కూలీ దొరుకుతాదని సంబరపడి, యిజినారంలో మకాం ఎత్తేసి గరివిడి పారొచ్చేసినారు.

మొదట్లో కాంట్రాక్టు బాబుకాడ కూలీకుదిరి, "ఎంకేటుంది? బతుకిలాగే ఎళిపోద్ది.'' అనీసుకుని అక్కడే సెటిలైపోనారు. కాని తరాత్తరాత గవుర్మెంటోల్లొచ్చి, కూలీలోళ్లట్లో మన్నుపోస్సి, టెంపరరీ వోల్లందర్నీ పన్లోంచి పీకీసేరు.

అప్పట్నించి బతకడంవెలాగో తెలీక, బాదలు పడ్నేక, ఓరోజుని రైలుకింద పీక ఎట్టీ స్సచ్చిపోదాంవనుకున్నాట్ట సిమ్మయ్య తాత. అనుకున్న ఎమ్మటే రైలుకట్టల కాడికొచ్చి, సావడానికి సరైన జాగా కోసం నడ్డం పేరంబించేట్ట. ఆడికి దారిపొడుగునా సిన్నా - సితకా బొగ్గుముక్క లవుపడ్నాయంట. (అప్పట్లో బొగ్గు పుష్కలంగా వుండేది. ఇష్టం వచ్చినట్టు వేస్ట్ చేసేవారు. ఇటీవల ఇంధనం కొరత వల్ల బొగ్గు పదిశాతం పొదుపు చేస్తున్నారనుకోండి.) ఆటివంక జూసి ఇన్ని బొగ్గులేరుకుంటే, చాయింకాలంవయ్యాతలికి ఓ బత్తాడు బొగ్గులేనా అవవా? ఆట్నిఅమ్ముకుంతె పైసలావా? ఆ పైసల్తో రోజులెళిపోవా? సచ్చిపోయేటి సెయ్యాల? అని సిన్న ఆలోచన సేసెట్ట. అది నాబ సాటిగ వుంతాదా? వుండదా అని ఆ మర్నాడే తేలిసీసుకోనానికి

స్తా ఓ టట్టుకోయి, కట్టలంట బయలెల్లినాడంట. పొద్దుకూకే ఏలకి స్తా నిండిపోనాదంట. అప్పిడప్పిడే ఆడ ఫ్యేక్టిరీబాబుల కోసం కాలనీ కతన్నారంట. ఆళ్ల కుటమానాల్తో కాపురాలెట్టిన కాణ్ణించి, ఈడికాడ గ్గులికి గిరాకీ నావైపోనాదట.

అదిగదిగలాగ్గ బొగ్గులేరుకునే బతుకుల సతికిలబడిపోనారు ఆళ్లు.

ఓ పాలి ఏటయినాదంతె ....

సిమ్మయ్య తాత బొగ్గులేరుకోనానికి ఎప్పట్నాగే ఎల్నాడంట. లుకట్టకి అత్తలవేపు ఎవుళేస్సినారో ఏటో, బండ్లోంచి జారొగ్గిసినారో ని ఓ పెద్ద బొగ్గుబండ పడున్నాదంట. ఈడు దాన్నందుకునే సార్ల బడిపోయి రైలు రాడం సూడ్నేద్ద. ఈడు రొండోకమ్మీ దాటు న్నాడు. రెయిలొచ్చి గుద్దీసింది. వింకేటి ? ... ఆడిపని సపా యిపోనాది.

అప్పటికి సిమ్మయ్య తండిరి ఇంకా సిన్న గుంటడే. అడికేటీ లీని వొయిసు కాదు గాని, చంచారం‌వు సక్కదిద్దేటంత ఈడు రానేదు. ప్పుడు సిమ్మయ్య నాన్నమ్మ ఆడ్ని కళ్లల్లో ఎట్టుకోని పెంచి పెద్ద సినాది. ఆడికి పెళ్లి జేసినాది. పెళ్లి చేసిన్నాటికి ఆళ్ల గుడిసెల ంబలి దాకలు, కుండలు, చిరుగుసాపలు తప్పితే వింకేట్నేవు. త్తోరి వేపునుంచొచ్చినవి ఏటంతె-మ్మరొండుబొక్కి నులక మంచాలు, ంకిబొంతగుడ్డలు, కొద్దిగ సీవ ఎండి గిన్నెలు. నాట్నుంచి నేటి ాక అదే ఆస్తి.

సిమ్మయ్య తండ్రీ రైలు కట్టల మీనే సచ్చిపోనాడు. అవితె రైలు గుద్దీసి మాత్తరం కాదు.

ఆడు జంక్సను కాడి కెల్తే బొగ్గు లెక్కువవుపడ్తాయని దురా కి పోనాడు. సావు కొనైచ్చుకున్నాడు.

రైలుపట్టాలు రొండు లయిన్లు కలిసేకాడ బొగ్గులేరుకుంటుంటే, ఆడి పంచి చెంగు, లయిన్లు జాయింటు సేసినప్పుడు ఆటి మద్దెన యిరుక్కుపోనాది. దాన్ని బలంగా నాగడంలో ఆడు ఇసురుగా ఎల్లి పక్క లయిను మీద పడిపోనాడు. బ్రేకు మారిసేవోడు చరీగ్గ అప్పుడే ఆ లైను మీనకి రావొల్సిన గూడుసు బండీకి జాయింటు బేక్కొట్టినాడు. లైను అతుక్కోడంలో ఈడికాలు యిరుక్కుపోనాది మజ్జెల. పంచి చెంగొచ్చేసినట్టు కాలొచ్చేస్తాదా ? తన పని పినిసై పోద్దని ఆడికి దెల్సు. తెలిస్తెలిసి అక్కడ్నుంచి నెగనేక ఆడు పరమ దారునంగ, గోరంగ చచ్చిపోనాడు గూడుసుకింద పడి.

తాత పోయేనాటికి తండిరికి ఎంత వొయిసుడిందో సిమ్మ య్యకీ అంతే వొయిసప్పుడు.

అవితే ఆళ్ల నాన్నమ్మ తండిర్ని పెంచి పెద్ద జేసింది. వాడి అమ్మ మాత్తరం ఈ దరిద్రం‌వులోంచి తప్పించుకోని, ఎవుడితోనో నెగిసిపోనాది.

వలాగ్గ - సిమ్మయ్యకి సిన్నప్పటి కాణ్ణించే కట్టాలు సుట్టు ముట్టేయి.

అవితె - సిమ్మయ్య అంత సేతగాని సవటగాడు.

తెలివితక్కువ దద్దమ్మ కాడు.

ఆళ్ల తాతా, ఆళ్ల అయ్యా కనిపెట్టని ట్రిక్కుల్నాడు కనిపెట్టి, బొగ్గు యాపారం లోనే చెటిలైపోనాడు.

కిలో ముప్పావలా ఎట్టి బొగ్గుకొనీ వోళ్లు, తాతల్నాటినుంచి అదే రేపెట్టి తమని దోచేస్తున్నారని అరదం సేసుకున్నాడు.

అక్కడ బొగ్గు తెచ్చి అమ్మీవోళ్లు తమకు పోటీగా ఎవుడూ నేనప్పటికీ, రేట్లు పెంచడం తాతకాకపోయిందని పూర్వీకుల్ని తిట్టుకున్నాడు.

సరుక్కి సార్జీ పెంచినా సచ్చినట్టు కొంటారని తెలుసుకున్నాడు.

కిలో రూపాయి చేస్సేడు సిమ్మయ్య.

ఆళ్ల తాతా - తండ్రీ సెయ్యలేని పనిసేసి, ఆడు సిన్తనం కాణ్ణించే బతికీడం మొదలెట్టాడు.

ఆడిపొట్ట ఆడు పోసించుకుంతన్నాడు. ఆడదిక్కు నేప్పోతే, మొగోడు ఇంకెంతకాలం‌వు అలగ వొరడు నాగ వుండిపోతాడన్సెప్పి, ఇజినారంలోనే ఈళ్ల సుట్టపోళ్లలో ఓ దూరం మాం‌వ ఆడి రోగిష్టి కూతుర్ని దెచ్చి, జాలిపడి ఈడికి కట్టబెట్టీసేడు. ఆడు మాంచి తెలివైనవోడు కనక రోగం దాసిపెట్టి కూతుర్ని ఒప్పజెప్పీసేడు. ఈడు తెలివితక్కువోడు కనక ఆడముండని సూడగ్గానే అయిసైపోయి, వింకేటీ సూడకంట బుర్ర వూపీసేడు. సెట్‌పట్ మని లగ్గం కుదిరి పోనాది, పెల్లయిపోనాది.

పెళ్లినాటికి అమాయకమ్ముండ కూతుర్నాగుండేది పోసమ్మ. అది కాపురానికొచ్చే ఏలకి గయ్యాళిగంపనాగ, అమ్మోర్నాగ తయారై పోయి సిమ్మయ్యకి తగులుకుంది. దాని రోగం‌వూ అప్పుడే బయట పడ్నాది. అప్పుడాడు సేసేదేటుంది కనక ? ...

'నానుత్త ఎర్రిలంజికొడుకుని. పెద్దోల్ల పెద్దరిక్కం నేకంట పెళ్లి సేసుకుని ఇలగ తగలడ్నాను. నా కరమం యింతే !' అనీస్సరి బెట్టుకుని దాంతోనే చంచారం‌వు మొదలెట్టేడు.

సిమ్మయ్య రోజూ పెందరాళే లేస్తాడు. లెగిసిన ఎమ్మటే, కాలనీలోని ఈదిపంపు కాడ పలక్కరజేస్సి, ముకం కడుక్కోని, ముందురేత్తిరి దాచుకున్న పావలబ్బుల్తో పెంటయ్య టీ కొట్లో చింగిల్ టీ తాగుతాడు. ఇంటికాడికొచ్చి కూంతచేపు కూకుంటాడు. సూరీడు బారెడు పొద్దుమీదికి రాగానే, పెద్ద సిలవరిగిన్నెడు అంబలి తాగి, గోనె సంచీ బుజాన ఏసుకుని పొందూరు లయిన్ల వైపో, యిజినారం లయిన్ల వొయిపో బొగ్గులేర్నానికి బయలెల్తాడు. మాపటేలకి బత్తా నింపడం ఆడి డూటీ. దాన్నట్టుకొచ్చి, కాలనీలో లెక్క-వారీగ, ఆరోజు ఎవుళ్ల కెయ్యాలో ఆళ్ళకేస్సి, ఆళ్లిచ్చే డబ్బులు పుచ్చుకుని అందల రొండ్రూపాయలెట్టి పుల్లుగ తాగీసి, మిగిల్నవి పోచమ్మ ముకాన కొట్టి 'నీయిట్టంవొచ్చినట్టు సేసుకో' అన్సెప్పీసి కుక్కిమంచాని కడ్డంవుగ పడిపోతాడు.

అది దీపాలెట్టే ఏలకి ముక్కుతూ మూల్గుతూ నెగిసి, గుడ్డెంక టమ్మ కొట్టుకెళ్లి కావాల్సినవేవో దెచ్చి ఇంత కూడొండి పడేస్తది. ఏ అద్దరేత్తిరో నెగిసి ఆడే తింటాడు కడుప్మాడితే. ఈడ్నిప్పుడు లేపి సంత పెట్టడంవెందుకనుకోని, అదీ - దానికొడుకు రావులుగాడూ తినీసి, మిగిలింది సిమ్మయ్యా కొగ్గీస్తారు. తెల్లార్నెగిసి కాజ్జించి, మళ్లీ ఆడి రొటీన్లో ఆడు పడిపోతాడు.

రోజులెల్లకాలంవూ ఒక్కనాగ్గ ఎల్లవుకదా!

అలాటుగ ఆరోజు కూడాన్ని సిమ్మయ్యా బొగ్గులేరుకోనానికి ఎప్పటిలాగానే గోనెసంచీ ఎత్తుకోని ఎల్నాడు.

చాయింత్రంవయ్యింది...

రేత్తిరయ్యింది....

ఆడింటికి రానేదు...

అవితె ఆడికోచంవని బెంగపడీ వోల్లెవురూ నేరుకదా!

'ఇయ్యాల కూడు దినీ పేప్తి నేదు కావోల. తాగుముచ్చేదవ. సంపాదించిందంతా తాగీస్నచ్చేడు గావోల్న' అనుకొని కడుపుల కాళ్లెట్టుకుని ముడుసుకు పడుకుందది.

రాంవులుగాడు రెండో ఆట సూచొచ్చి (చిల్మా కెల్నానికి ఆడికి పైసలెక్కడవని అడక్కండి!...)కూడొండ లేదేవని గొడవసేస్సేసి, రోగంతో మూలుగుతున్న తల్లి డొక్కలో తన్ని, దాన్ని రెచ్చగొట్టి, లేని ఓపిక తెచ్చుకొని, అదో నాలుగు దరువులేస్తే ఏడ్చి ఏడ్చి నోర్మూసుకుని ఓ మూల తొంగున్నాడు.

అంతేకాని 'అయ్యేందుకు రానేదు?' అని ఆలోసించనేదాడు.

తెల్లారాక ఎవుళో సూస్సెప్తే రైలుపట్టాలకాడికి పరిగెట్టే పోచమ్మా - రాంవులూనూ.

అక్కడ సిమ్మయ్య సచ్చిపోయి పడున్నాడు....

అదీ దారుణంగ, మహా బయంకరంవుగ పేనాలొగ్గీసినాడు..

ఇలగకూడా సచ్చిపోనానికి శాన్సుందా? అనిపించీనాగపోనాడు

ఒళ్ళంతా కాలిపోయి వున్నాది.

బొగ్గులేరుకోనానికి ఎల్నవోడు కాలిపోయి ఇలగెలగ సస్తాడు అని ఎంత బుర్రలు పగులగొట్టుకున్నా అరదం కానేదాల్లకి.

బొగ్గు నుసి రైల్లోంచి కిందికి తోసేటప్పుడు అది పూర్తిగా ఆరిపోదు. అందులో ఇంకా నిప్పుంటుంది. బయలు జాగాల్లో విపరీతమైన గాలి విసురుకి పూర్తిగా కాలని బొగ్గులు అంటుకుని అగ్గి రాజుకుంటుంది. వాట్ని కదిలించి, నలిపి, నిప్పును ఆర్పి, ఆ బొగ్గుల్ని బస్తాలో పడేద్దాంవని, బొగ్గులేరుకునేవోళ్ల ప్రయత్నం.

సిమ్మయ్య కూడా ఆ పనే చెయ్యబోయాడు.

ఆ ఉత్సాహంలో పడి నిప్పులో పడి, చిరుగుల టెరిలీన్ ఫ్యాంటును గురించి పట్టించుకోలేదు.

సింథెటిక్ వస్త్రాలకు నిప్పును చూడగానే బలేహుషారు కదా

ఇంకేంవుంది? అంటుకున్నాయి...

భయంతో సిమ్మయ్యా పరుగెత్తాడు...

గాలితోడై మంటలు ప్రజ్వరిల్లాయ్...

వీపుమీద బొగ్గుల్తో వున్న గోనెసంచీ, మాసిన టెర్లిన్ చొక్కా కూడా అంటుకున్నాయి. ఆ బొగ్గులు కూడా నిప్పు అయి సిమ్మయ్య మీద చావుదెబ్బ తీశాయి...

అదీ జరిగిన విషయం...

ఏటయితేనేటి గాని, సిమ్మయ్య కూడా రైలు కట్టలమీదే బతుకు చాలించీసేడు.

అవి రైలు కట్టలు కావు. వాళ్ళపాలిటి మృత్యుమార్గాలు...

చావుకు రహదార్లు...

మొన్న సిమ్మయ్య తాత—

నిన్న అతడి తండ్రి—

నేడు సిమ్మయ్యా...

అక్కడ బొగ్గు మసి అయిపోయేరు.

రేపు రాంవులుగాడి వంతు వస్తుందా?...ఏమో!?...